అన్ని వాహనసేవలు వర్షంలోనే జరిగిన రోజులున్నాయి

దివిటీ వెలుగుల్లో దివ్యంగా జరిగిన నాటి బ్రహ్మోత్సవాలు

అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకులు శ్రీవేంకటేశ్వర బ్రహ్మోత్సవాల కోలాహలం వర్ణించలేమని, నాటి ఉత్సవాలన్నీ దివిటీ వెలుగుల్లో సాగేవని తిరుమల ఆలయ ప్రధాన అర్చకులు డాక్టర్ ఏవీ రమణదీక్షితులు అన్నారు. శ్రీహరి బ్రహ్మోత్సవాలు లోక కల్యాణం కోసమే. బ్రహ్మోత్సవాలు నిర్వహించటం సంప్రదాయమని తరతరాలుగా వైఖానస ఆగమోక్తంగా సాగుతున్నాయన్నారు.

లోకకల్యాణం కోసం బ్రహ్మోత్సవాలు

శ్రీ మహావిష్ణువు భూలోకంలో అవతరణ దినోత్సవమే ఈ బ్రహ్మోత్సవం. మానవ జాతిని అనుగ్రహించడానికే స్వామివారు భూలోకానికి విచ్చేశారు. కాబట్టి పండుగ వాతావరణం సంతోషంగా జరుపుకోవాలి. వైఖానస ఆగమోక్తంగా నిత్యం కైంకర్యాలు, ఉత్సవాల్లో విశేషమైన అభిషేకాలు, అలంకారాలు, ఆరాధనలు, ఆరగింపులతో స్వామిని ప్రసన్నం చేసుకోవాలని, ఆగమశాస్త్రం చెబుతోంది.

నిత్యదిట్టం కంటే రెట్టింపుగా అన్న ప్రసాదాలు, పణ్యారాలు (పిండి పదార్థాలు), విశేషమైన పుష్పాలంకరణలు చేయాలి. ఆమోక్తంగా ఊరేగింపులు చేయాలి. ఇవన్నీ మనం సమర్పించుకునే ఉపచారాలు. తద్వారా స్వామిని సంపూర్ణంగా ప్రసన్నం చేసుకుని లోక కల్యాణం కోసం ఈ బ్రహ్మోత్సవాలు ఒక వరం లాంటిది. ఇది స్వామికి వైఖానసగా ఆగమోక్తంగా నిత్య, వార, పక్ష, మాస, అర్థసంవత్సర, సంవత్సరాల్లో భాగంగా అతిముఖ్యంగా నిర్వహించాల్సిన వైభవమే. ఈ బ్రహ్మోత్సవం నాటి బ్రహ్మోత్సవాలు అంటే సుమారు 1950, 1960 దశకాల్లో బాగానే జరిగేవి. పంచముఖాలు, దివిటీల వెలుగులో జరిగేవి. అవి కూడా కొంత పరిమాణంలోనే ఉండేవి. భక్తుల రాక కూడా తక్కువే. రవాణా సౌకర్యాలు లేవు. అందుకే జనం తక్కువగా వచ్చేవారు. అన్నింటికంటే అప్పట్లో వాతావరణం చాలా చలిగా ఉండేది. పది రోజులూ ఘటాటోపం గుడారంలో ఉత్సవర్లు ఊరేగించిన సందర్భాలూ ఉన్నాయి. అలాంటి చలి, అలాంటి వర్షం కనుమరుగైపోయింది. ఆనాటి వాతావరణం చూడాలనుకుంటున్నా కుదరటం లేదు. దీనికి తిరుమలకొండ మీద పెరిగిన నీటి కాలుష్యం, వాహన కాలుష్యం, పొగ మొదలైనవి ప్రధాన కారణాలని చెప్పవచ్చు.

స్థానికులు పండుగ నిర్వహించేవారు...

స్వామి వాహనాల ఊరేగింపులో ఎలాంటి లోటు ఉండేది కాదు. ఆయా సందర్భాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాల ప్రకారం ఉత్సవాలు ఘనంగా నిర్వహించేవారు. భక్తులతోపాటు స్థానికులు కూడా పండుగలా చేసుకునేవారు. బ్రహ్మోత్సవాల్లో ధ్వజారోహణం, గరుడవాహనం, సూర్యప్రభ వంటివి. మూడు రోజుల్లో మలయప్పకు ప్రత్యేకంగా వజ్రకవచ సమర్పణ జరిగేది. వజ్రకవచాది ఆభరణాల పేరుతోనే ఉత్సవమూర్తి ఊరేగింపు జరిగేది. ఇప్పుడు జ్యేష్టాభిషేక కవచాలు సమర్పణ వల్ల సాధ్యం కావటంలేదు. చంద్రప్రభ అలంకరణలోనూ ముత్యాల కవచాన్ని అలంకరింపచేయలేకపోతున్నాం.

నాటి వాహనాలన్నీ వెండివే...!

ఎక్కువబాగం వెండివాహనాలే. ఎందుకంటే అప్పటి ఆర్థిక పరిస్థితి ప్రకారం వెండి వాహనాలే ఉండేవి. అయితే, బంగారు గరుడ వాహనం ఉండేది. బ్రహ్మోత్సవాలతోపాటు ఆర్జిత సేవ (టిక్కెట్టు)గా కూడా వాడేవాళ్లం. ఆతర్వాత వాహనాలు పూత పూయించటం ఆరంభించారు. అప్పట్లో వెండిరథం ఉండేది.

కనుమరుగైన వెండి రథం వెలుగులు

తరతరాలుగా తిరుమల ఆలయంలో వెండి రథం ఉండేది. అది కాస్త మహారథం ఎత్తులోని మూడొంతులు ఉండేది. సూర్యకాంతిలో తళతళ మెరిసే శ్వేతవర్ణంలో చాలా గంభీరంగా దర్శనమిచ్చేది. బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజు. రథరంగ డోలోత్సవం, చైత్రమాసంలో వసంతోత్సవాల్లో ఉత్సవమూర్తులు ఊరేగేవారు. మొన్నటివరకు అది సేవలందించింది. మరమ్మత్తు కోసం తీసుకెళ్లారు. తర్వాత అది పూర్తిగా కనుమరుగైపోయింది. మరమ్మత్తుకు వెళ్ళిన వెండి రథం కనిపించలేదు! వెం-కటేశ్వరుడు కాబట్టి (వేం-కటేశ్వరుడు పాపాలను తొలగించేవాడు) ఆ లోటుపాట్లేవీ కనిపించలేదు! పి.వి.కె. ప్రసాద్ కొట్టించిన వేయికాళ్ళ మండపం లోటు తిరుమల వెళ్ళినప్పుడల్లా కనిపిస్తుంది. వాహన సేవలు జరిగేటప్పుడు, చాలామంది భక్తులం ఆ మెట్లపై కూర్చుని బ్రహ్మోత్సవాలను చూసేవాళ్ళం. లోపల ఉండే హాలులో కౌంటర్లు కట్టి - స్వామి లడ్డూ ప్రసాదాలను కొనుక్కోవడం మావంటి భక్తులకు సౌకర్యంగా ఉండేది. ఆప్రక్కనే ధ్వజస్తంభం. అక్కడ దీపారాధనం చేసుకోవడానికి చిన్న మండపం ఉండేది. ఏ అధికారంతో ఎవరు కొట్టేయించారో ఎవరు అనుమతించారో తెలియదు. ఇప్పుడు బేడీ ఆంజనేయస్వామి గుడి ముంగిట్లో ధ్వజస్తంభం వద్ద హారతి కర్పూరం వెలిగించి కొబ్బరికాయ కొట్టాల్సి వస్తున్నది. ఇది వృద్ధులకూ, ఆడవాళ్ళకు కష్టంగా ఉందని పాలకమండలి, అధికారులు గుర్తించడం లేదని గోటేటి బాధ.

ఆలయ ప్రధాన అర్చకులు

డాక్టర్ ఏవీ రమణ దీక్షితులు

ధ్వజారోహణం

పెద్దశేషవాహనం

చిన్నశేషవాహనం

హంస వాహనం

సింహ వాహనం

ముత్యపు పందిరి వాహనం

కల్పవృక్ష వాహనం

సర్వభూపాల వాహనం

మోహినీ అవతారం

గరుడ వాహనం

హనుమంత వాహనం

గజ వాహనం

సూర్యప్రభ వాహనం

చంద్రప్రభ వాహనం

రథోత్సవం

అశ్వవాహనం

చక్రస్నానం

ధ్వజావరోహణం